# ముగ్ధ

**ఎ. వెంకట వేణుగోపాల్**

ముగ్ధ

అవును నిజంగా ముగ్ధే!!

బహుశా స్టన్నింగ్ బ్యూటీ అంటే ఇదేనేమో!

అరె! ఆమె తనని మెస్మరైజ్ చేసి పారేస్తోందే! అవును నిజంగా అంతే అనుకున్నాడు చంద్రం.

కిటికీ సీటు దగ్గర కూర్చుని చిన్న పుస్తకం ఎడమచేతిలో పట్టుకుని, తలపైనించి వచ్చిన పైటని కుడిచేత్తో పట్టుకుని ఉంది.

కూర్చోబోతున్న వాడల్లా వాష్‌బేసిన్ వైపు పరుగుతీసి, మొహం కడుక్కుని, జేబులోంచి దువ్వెన తీసి చక్కగా తల దువ్వుకుని చకచకా వచ్చాడు.

ఆమె కూర్చున్న సీటు నెంబరు ఇరవై ఎనిమిది. తన సీటు నెంబరు ఇరవై ఆరు. అంటే సీటుకి ఎదర్నగాక దాని పక్కసీటు తనది.

మరి మధ్యలో ఎవరు? ఆమె భర్తా? 'బాబోయ్' అని ఒకసారి అనుకుని ఆమె కాళ్ళ వంక చూశాడు. నిండుగా చీర క్రిందికి ఉంది. కాళ్ళను కప్పేస్తూ. చీర తల మీంచి రావడంతో మెడ భాగం పూర్తిగా కవరై చంద్రానికి పిచ్చెక్కసాగింది.

ఇంతలో ఒక ముసలాయన రెండు చేతుల్లో కొబ్బరి బొండాలతో చంద్రం ముందు నించి వెళ్ళి, చంద్రం పక్కన తన భారీకాయాన్ని ఒక్కసారి కుదేసి, ఆ అమ్మాయి చేతికి ఒక కొబ్బరి బొండాన్ని అందించి, తనూ కొబ్బరి బొండాన్ని పీల్చసాగాడు.

ఆ ముసలాయన కొబ్బరి బొండాం తాగే పద్ధతి చూస్తే, తన రక్తాన్ని పీలుస్తున్నట్టు ఫీలయ్యాడు చంద్రం. గబుక్కున మొహాన్ని పక్కకు తిప్పేసుకున్నాడు.

ఆమె చీర అలా పైనించీ క్రిందివరకూ కప్పేయడం చంద్రానికి ఏమాత్రం నచ్చలేదు. అసలు ఆ ఇరవై ఏళ్ళ వయస్సులో చీరకట్టుకోవడమే గగనం! అలాంటిది పైనించి, క్రింద వరకూ... నొసలు మీద కొట్టుకున్నాడు చంద్రం.

పక్కనున్న ముసలాయన రెండు కొబ్బరి బొండాలను తీసుకుని బయటకి నడవబోయాడు.

"నానా! నీళ్ళు తేవాలి! ఇదిగో వాటర్ బాటిల్" వాటర్ బాటిల్‌ని ముసలతనికి అందిస్తూ చెప్పిందామె.

చంద్రం రైల్లోకి వస్తున్న, దిగుతున్న వాళ్ళని కాసేపు మరిచిపోయాడు. ఆమె గొంతు వింటూంటే నోట్లో చక్కెర చప్పరించినట్లు ఫీలయ్యాడు చంద్రం.

ముసలాయన వెనక్కు వచ్చి, వాటర్ బాటిల్‌ని తీసుకుని క్రిందికి దిగిపోయాడు.

అప్పుడు చూశాడు చంద్రం. ఆయన మెడ మీద లీలగా కనిపించిన జంధ్యాన్ని తన మెడలోని జంధ్యాన్ని చూశాడు చంద్రం. గట్టిగా అరవాలన్న కోరికను ఎలాగోలా అణుచుకున్నాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ అమ్మాయిని తప్ప ఇంకెవ్వర్నీ పెళ్ళి చేసుకోకూడదని నిశ్చయించుకున్నాడు చంద్రం.

ఇలా చాలాసార్లు చాలామంది అమ్మాయిలను చూసినప్పుడు అనుకుంటూ ఉంటాడు. బ్రహ్మచారి గదా! కానీ ఈసారి ఒకగట్టి నిర్ణయానికి వచ్చేశాడు.

ముసలాయన ఇంకా రాలేదు. వస్తే, కిటికీలోంచి కనబడుతోంది. రెండు క్షణాలు ఆగి, అడిగాడు చంద్రం "మీ పేరు రంభ కదండీ!"

ఒక్కసారి కోపంగా చూసి, "కాదు" అందామె. కానీ కోపం ధ్వనించలేదు ఆమె మాటలో.

మళ్ళీ చక్కెర తిన్నట్టు ఫీలయ్యాడు చంద్రం.

"సారీ మేడమ్! మీ పేరు ఊర్వశి కరెక్ట్!"

"కాదు" అంది. కానీ చంద్రం భావాన్ని గ్రహించి కొద్దిగా గర్వం ఫీలయ్యింది.

"అయామ్ ఎక్స్‌ట్రీమ్లీ సారీ! మీ పేరు ముమ్మాటికీ మేనకేనన్న విషయం ఈ పిట్ట బుర్రకు తట్టలేదు."

"కాదు" బుక్కులోకి సూటిగా చూస్తూ చెప్పింది.

"మరి ఇంకేంటి? మా క్లాస్ మేటు కూడా అచ్చు మీలాగే..." ప్రార్థనగా అడిగాడు. అబద్ధం! పచ్చి అబద్ధం! నిజంగ అంత బ్యూటీని చంద్రం అంతవరకూ చూడలేదు.

"ప్రమీల!" ముభావంగా చెప్పింది.

చంద్రం ఆలోచనలో పడిపోయాడు. బహుశా ఇంద్రుడి కొలువులో కొత్తగా అపాయింటై ఉంటుంది అనుకున్నాడు.

మొహానికి పేపర్ తగల్డంతో పక్కకి చూశాడు.

ముసలాయన పేపర్ కళ్ళకు దగ్గరగా పెట్టుకుని చదూతున్నాడు.

★ ★ ★

తిరుపతి నుంచి హైదరాబాదుకు నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ బయల్దేరి సుమారు ఆరు గంటలు దాటింది. అప్పటికి మూడు నాలుగు స్టేషన్లలో ఆగింది రైలు.

అన్ని స్టేషన్లలోనూ ముసలాయన దేనికోసం దిగుతూనే ఉన్నాడు. చంద్రం ప్రమీలని ఏవేవో ప్రశ్నలేసి విసిగిస్తూనే ఉన్నాడు.

రెండు స్టేషన్లలో విసుక్కుంది మూడో స్టేషన్ నుంచి చిరునవ్వు ఒకటి నవ్వి పుస్తకంలోకి తల దూర్చేస్తోంది.

ప్రేమిస్తున్నానని రైల్లో చెప్పడం అంత సమంజసంగా ఉండదు.

మామూలుగా స్టేషన్ రావడం, ముసలాయన క్రిందికి దిగిపోవడం జరిగాయి. ఆమె తన వైపు ఎప్పుడు చూస్తుందా అని ఎదురు చూడసాగాడు చంద్రం. ఆమె తన వైపు చూస్తే, తను ఆమె కళ్ళల్లోకి కళ్ళు పెట్టి చూస్తాడన్నమాట! అంతే! ఎలాంటి వాళ్ళయినా కరిగిపోవాల్సిందే! కాలేజీ రోజుల్లో చాలామంది ఆడ పిల్లలను ఈ పద్ధతిలోనే మెస్మరైజ్ చేసినట్లు గుర్తు!

ఆమె చంద్రం వైపు చూడలేదు. పుస్తక పఠనంలో మునిగిపోయింది. ఆమె చేతిలోని పుస్తకాన్ని వెయ్యి ముక్కలుగా చింపాలన్నంత కోపం పుట్టుకొచ్చింది చంద్రానికి. పళ్ళు పట పట కొరికేలోపల ముసలాయన తనకూ ఆమెకూ మధ్యన గుండ్రాయిలా కూర్చోవడం రైలు కద

## రాహుల్ రాయ్ నిక్‌నేమ్



రాహుల్ రాయ్ నిక్‌నేమ్ 'టైగర్' అట! అతని పర్సనాలిటీని చూసి, అతను సినిమాల్లో నటించే వీరోచిత సన్నివేశాలని చూసి ఆ పేరు పెట్టలేదట! ఈ మధ్య విడుదలైన జునూన్ సినిమాలో సన్నివేశపరంగా రాహుల్ రాయ్ 'టైగర్' వేషాన్ని ధరించాడు. అందుకే అతన్ని అందరు టైగర్ అంటున్నారట!

ర్థం ఒకదాని వెంట ఒకటి జరిగిపోయాయి.

★ ★ ★

రాత్రయింది. అందరూ నిద్రపోతున్నారు. క్రింది బెర్త్‌లో ప్రమీల మధ్యన ముసలాయన పై బెర్త్‌లో చంద్రం పడుకున్నారు.

చంద్రానికి నిద్రపట్టలేదు చాలాసేపటి వరకూ. మెల్లిగా నిద్రపోడానికి ప్రయత్నిస్తున్నాడు.

నిద్రలో అందమైన కల!




తను ఎన్నడూ చూడని ప్రదేశం చూస్తున్నాడు.

ఎత్తుగా పెరిగిన గడ్డి! ఆకాశమంతా మల్లెలు పరచినట్లు వెన్నెల కాస్తోంది. గడ్డి మీద వెన్నెల పడి మెరుస్తోంది.

మధ్యలో రకరకాల పూలతో అలంకరించిన పూలపాన్పు, పాన్పుమీద తను ఒంటరిగా పూలను తను మైమరచి చూస్తూ కళ్ళు మూసుకుంటున్నాడు. వాటి వాసనలకు మత్తెక్కి.

ఇంతలో తామర తూడు వచ్చి తన భుజం మీద పడింది. పక్కకి చూశాడు. తన భుజం మీద చెయ్యి వేసి నిలబడి ఉంది ప్రమీల!

చెయ్యి అందుకున్నాడు చంద్రం.

తెల్లచీరలో, మల్లెపూలతో ఉన్న ప్రమీలని చూసి తనను తాను ఒక్కసారి మరచిపోయాడు చంద్రం.

మెల్లిగా వచ్చి, చంద్రం పక్కన కూర్చుంది ప్రమీల.

చాలాసేపు ఇద్దరూ స్వర్గంలో విహరించారు.

★ ★ ★

తెల్లవారింది.

బ్రష్ చేసి కూర్చున్నాడు చంద్రం. ఆమె అప్పటికే అన్నీ కానిచ్చి, మళ్ళీ పుస్తక పఠనంలో మునిగిపోయింది. ఏదో స్టేషను రావడంతో క్రిందికి దిగి టిఫిన్ చేసి, కూర్చున్నాడు చంద్రం.

ముసలాయన ఇంకా బోగీలోకి రాలేదు.

ఆమె ఉంటోంది హైదరాబాదులోనో, లేక సికిందరాబాదులోనో! అడ్రస్ అడిగితే! అనే ఆలోచన వచ్చింది.

కానీ మనసొప్పలేదు. అంతమందిలో ఆమె తనని ఏమైనా అంటే తను ఓర్చుకోలేడు.

రైలు సికిందరాబాదు స్టేషన్లో ఆగింది.

చంద్రం గుండె కూడా ఆగి ఆగి కొట్టుకోవడం మొదలుపెట్టింది.

ముసలాయనా, ప్రమీలా సామన్లు సర్దుకుని, కిటికీలోంచి బైటకిచూస్తూ ఉన్నారు.

అడ్రస్ అడుగుదామా, వద్దా అన్న సంశయంలో ఉన్నాడు చంద్రం.

ఇంతలో కిటికీ దగ్గర ఫుల్ సూటులో ఉన్న వ్యక్తి ప్రత్యక్షమయ్యాడు.

"హాయ్ శ్రీమతి! హాయ్ మామయ్యా! రండి!" విష్ చేశాడు వాళ్ళని అతను.

ప్రమీలనుద్దేశించి 'శ్రీమతి' అని పిలవడంతో, చంద్రాన్ని ఎవరో ఆగకుండా కమ్చీ దెబ్బలు కొడుతూనే ఉన్నారు! ●